
ఒడిశాలో అడ్డువేయడంతో పాతపట్నం-పర్లాకిమిడి సరిహద్దు వంతెన వద్ద ఇదీ పరిస్థితి


మార్చి ఆరంభంలోనే అడుగంటిన మహేంద్రతనయ నది

అడుగంటిన నది

మహేంద్రతనయ.. ఒడిశాతో పాటు ఏపీ గ్రామాల తాగు, సాగునీటికి జీవనాధారం. ఒడిశాలో వర్షాలు కురిస్తేనే ఈ నదికి జలకళ. వేసవిలోనూ ప్రవాహం ఉంటుంది. ఈసారి మాత్రం ఎగువన వర్షాలు అంతంత మాత్రమే. దీనికితోడు వచ్చే అరకొర నీటికి ఒడిశా వాసులు అడ్డుకట్ట వేస్తున్నారు. దీంతో ఏపీలో నది అడుగంటి పోయింది. ఇప్పుడే ఇలా ఉంటే.. ఏప్రిల్, మే నెలల్లో తాగునీటి సమస్య తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. దీంతో నది పరీవాహక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

- నీటి ప్రవాహం లేని మహేంద్రతనయ
- ఒడిశా వైపు ఇసుక బస్తాలు అడ్డు
- ఏపీ వైపు తాగునీటికి ఇబ్బందులు

మెళియాపుట్టి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి)

మార్చి ఆరంభంలోనే ఎండలు మండుతున్నాయి. దీనికితోడు మహేంద్రతనయ నది అడుగంటు తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎగువ భాగంలో ఒడిశా వైపు అక్కడి ప్రజలు బావ షోలా, బిన్నాళ, గురండి తదితర చోట్ల నదికి అడ్డుగా ఇసుక బస్తాలు వేసి నీటిని నిలుపుదల చేయటంతో మన రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలకు తీవ్ర నీటిఎద్దడి నెలకొనే ముప్పు పొంచి ఉంది. ఒడిశా భూభాగంలోని మహేంద్రగిరుల్లో పుట్టిన నది మూడు పాయలుగా విడి పోయింది. ఒకపాయ గజపతి జిల్లా కేంద్రం పర్లాఖిమిడి మీదుగా మెళియాపుట్టి, పాతపట్నం, హిరమండలం వరకు వెళ్తుంది. అక్కడి నుంచి గోట్టా బ్యారేజీలో కలుస్తుంది. అయితే చాపర నుంచి రట్టిణి వరకు ఏపీ పరిధిలో నది ఉంది. అక్కడి నుంచి నది ఎడమవైపు ఏపీ గ్రామాలు కాగా.. కుడివైపు ఒడిశాలోని అమర, దాలింపురం, కేరండి, రామసాగరం తదితర గ్రామాలు ఉన్నాయి. దీంతోపాటు గజపతి జిల్లా పర్లాఖిమిడి సమీపంలో ఇసుక మూటలు అడ్డువేసి పాతపట్నంతోపాటు దిగువ ప్రాంతాలకు నీరు రాకుండా చేస్తున్నారు. మహేంద్ర తనయలోని బోర్ల ద్వారా నది పరిసర గ్రామాలకు తాగునీరు అందుతోంది. నది అడుగంటి పోవడంతో (మిగతా 6వ పేజీలో..)

పరీవాహక గ్రామాల ప్రజల్లో ఆందోళన

రాష్ట్రంలోని చాపర, మెళియాపుట్టి, రట్టిణి, వసుందర, నడసందర, సరాళి, సంగుడి, పాతపట్నం, గోపాలపురం, కాగువాడ, భూరగాం, పెద్దసీది, తీమర, తామర, హిరమండలంలోని ధనుపురం, అవలంగి గ్రామాలకు తాగునీటి పంపుహౌస్‌లు నదిలో ఉన్నాయి. మెళియాపుట్టి వద్ద బోరు ఏర్పాటు చేసి అక్కడి నుంచి చాపర, పట్టుపురం, శేఖరాపురం, పెద్దలక్ష్మీపురం గ్రామ పంచాయతీలకు తాగునీరు సరఫరా చేస్తారు. అయితే ఈఏడాది మార్చి నెలలోనే నది అడుగంటి పోతుండడంతో ఆయా గ్రామాల ప్రజలు అందోళన చెందుతున్నారు.

అధికమైన ఆక్రమణలు..

మహేంద్రతన నదికి ఇరువైపులా కొంతమంది ఆక్రమించుకుని పొలాలు తయారు చేసుకున్నారు. దీంతో నది వెడల్పు రానురాను తగ్గుతోంది. గడచిన ఐదేళ్లుగా ఇసుక కోసం కూడా అక్రమంగా తవ్వడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయం

టార్గెట్ చేరుకుంటారా?

- మున్సిపాలిటీలకు మార్చి నెల గండం
- 90 శాతం వసూలు చేయాలని లక్ష్యం
- కొన్నింటిలో సగం కూడా కాని వైనం

పలాస, మార్చి 12(ఆంధ్రజ్యోతి)

మార్చి నెల వచ్చిందంటే మున్సిపల్ రెవిన్యూ అధికారులు గుండెల్లో రైళ్లు పరుగెడుతుంటాయి. ఈ నెలలో వారికి ఇచ్చిన పన్ను వసూళ్ల టార్గెట్‌కు 90 శాతమైనా చేరుకోవాల్సి ఉంటుంది. మొండి బకాయలు, ప్రభుత్వ కార్యాలయాల పన్నులు రాబట్టాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఇంటి పన్నులు పెరిగిన నేపథ్యంలో వాటిని కట్టించుకునేందుకు అధికారులు ఇంటింటికీ వెళ్తున్నారు. చాలా మున్సిపాలిటీల్లో 50 శాతం కూడా వసూలు కాలేదు. దీంతో సచివాలయ సిబ్బందిని కూడా విధుల్లో తీసుకుని టార్గెట్‌ను చేరుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటిలో ఈ ఏడాది రూ.8.22 కోట్ల పన్ను వసూళ్ల (మిగతా 6వ పేజీలో..)

ఇప్పటి వరకు వసూళ్లయిన ఆస్తిపన్ను వివరాలు (రూ.కోట్లలో..)

మున్సిపాలిటీ	టార్గెట్	వసూలు
శ్రీకాకుళం	47.11	19.53
ఆమదాలవలస	6.17	2.33
పలాస-కాశీబుగ్గ	8.22	5.27
ఇచ్ఛాపురం	5.03	1.85

పేలిన ఆర్టీసీ బస్సు టైరు

- డ్రైవరు చాకచక్యంతో తప్పిన ప్రమాదం
- ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు

పలాస, మార్చి 12(ఆంధ్రజ్యోతి): పలాస నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఆర్టీసీ బస్సు జాతీయ రహదారి కొత్త పేట వద్దకు వచ్చేసరికి టైరు పేలి పోయింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవ హరించడంతో త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. బుధవారం ఉదయం 11 గంటలకు పలాస ఆర్టీసీ బస్‌స్టాప్ నుంచి విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ బస్సు ప్రయాణికులతో బయలుదేరింది. కొత్తపేట జంక్షన్ సమీపించే సరికి ఒక్కసారి గా బస్సు వెనుక ఒక టైర్ పేలిపోయింది. భారీ శబ్దం రావ డంతో ప్రయాణికులు హడలిపో యారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవ హరించి బస్సును రోడ్డు మార్జిన్ వైపు తిప్పడంతో ప్రమాదం తప్పింది. రోడ్డు పక్కనే ఉన్న ఓ మెకానిక్ షెడ్ వద్దకు తీసుకెళ్లి టైరు మార్పించారు. అనంతరం బస్సు విశాఖపట్నం వెళ్లిపోయింది. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నారు.


రన్నింగ్‌లో పేలిపోయిన టైరు



టైరు పేలిపోయిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు ఇదే


డీఆర్వోకు వినతిపత్రం

ఫీజు రీయింబర్స్, నిరుద్యోగభృతి ఇవ్వాలి

- కలెక్టరేట్ వరకు వైసీపీ యువపోరు ర్యాలీ
- డీఆర్వోకు నాయకుల వినతిపత్రం

7



కనులపండువగా కామదహనోత్సవం

- భారీగా తరలి వచ్చిన భక్త జనం
- నేడు సముద్ర స్నానాలు

6

జిల్లాలోకి నాలుగు ఏనుగులు

- కడుము, హంస మామిడి తోటల్లో సంచారం

కొత్తూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఇప్పటికే మన్యం జిల్లాను హడలెత్తిస్తున్న ఏనుగుల గుంపు జిల్లాలోకి ప్రవేశించింది. కొత్తూరు మండలం కడుము, హంస మామిడి తోటల్లో నాలుగు ఏనుగులు రెండు రోజులుగా సంచరిస్తూ స్థానికుల కంటపడ్డాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ విషయం కొత్తూరు పోలీసులు, పారెస్టు అధికారులకు తెలియజేశారు. వేసవి కావడంతో పాటు ఎండలు తీవ్రత అధికంగా ఉండటంతో సేదదీరడానికి మామిడి తోటల్లోకి వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. సమీపంలోనే వంశధార నదిలో నీరు ఉండడంతో అక్కడే తిష్ట వేసినట్లు తెలుస్తోంది. రాత్రివేళల్లో తమ గ్రామాలవైపు వచ్చి పంటలు నష్టం చేస్తాయోనని రైతులు భయాందోళన చెందుతున్నారు. యువకులు రాత్రివేళ పెద పెద్ద శబ్దాలు చేస్తూ పహరా కాస్తున్నారు. కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్, ఎస్‌ఐ అమీర్ ఆలీ, పారెస్టు సిబ్బంది బుధవారం అక్కడికి వెళ్లారు. ఏనుగుల వైపు ఎవరూ వెళ్లవద్దని, కవ్వింపు చర్యలకు దిగవద్దని ప్రజలకు సూచనలు చేశారు. ఏనుగులు గ్రామాల వైపు రాకుండా పారెస్టు సిబ్బంది, గ్రామస్థులు రోడ్లపై కాపలా కాస్తున్నారు. బుధవారం రాత్రి కుంటిభద్ర పరిసరాల వరకు ఏనుగులు వచ్చాయని గ్రామస్థులు చెబుతున్నారు.

● ఏనుగులు కొంతకాలంగా వంశధార నది ఆవల పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలం కీసరి, కొసలి, తాలాడ తదితర ప్రాంతాల్లో పంటలను ధ్వంసం చేశాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో కడుము ప్రాంతం నుంచి మరింత ముందకు వస్తే నదీతీర గ్రామాల్లోని చెరకు, అంతర పంటలకు నష్టం చేస్తాయని సిరుసువాడ, కుంటిబద్ర, పెనుగోటవాడ, మాతల, వసప గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు.


కడుము మామిడి తోటల్లో ఏనుగులు


కుంటిభద్ర సమీపంలో రాత్రిపూట పోలీసులు, అటవీ సిబ్బంది, గ్రామస్థుల కాపలా

తోటి ఉద్యోగుల నుంచే లంచం

- సర్వీసు రికార్డు అప్‌డేట్‌కు రూ.25వేల డిమాండ్
- ఏసీబీకి చిక్కిన బీసీ వెల్ఫేర్ సీనియర్ అసిస్టెంటు

శ్రీకాకుళం క్రైం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): తోటి ఉద్యోగులనే లంచం అడిగాడు. రూ.25 వేలు ఇస్తేనే సర్వీసు రికార్డులు అప్‌డేట్ చేస్తానని డిమాండ్ చేశాడు. బాధితులు ఏసీబీని ఆశ్రయించడంతో రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. ఏసీబీ అధికారుల వివరాల మేరకు.. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా బి.బాలరాజు పనిచేస్తున్నాడు. అదే శాఖలోని వసతిగృహాల్లో పనిచేస్తున్న కుక్, అటెండర్ 2015 నుంచి తమకు రావాల్సిన ఇంక్రిమెంట్ల కోసం మూడేళ్లుగా బీసీ వెల్ఫేర్ ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు. వీటి కోసం ఆ ఇద్దరి సర్వీసు రికార్డు అప్‌డేట్ చేయాల్సి ఉంది. దీంతో సీనియర్ అసిస్టెంట్ వారిని రూ.25 వేలు అడిగాడు. అసలే చిన్న ఉద్యోగాలని, చాలీచాలని జీతాలు కావడం వల్ల అంత ఇచ్చుకోలేమని వారు బతిమలాడుకున్నారు. అయినా పని కాకపోవడంతో వారు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ సూచన మేరకు ఆ ఇద్దరూ డబ్బులు తీసుకుని బాలరాజుకు ఫోన్ చేశారు. భోజనం సమయంలో మున్సిపల్ కార్యాలయానికి తెచ్చి ఇవ్వాలని బాలరాజు చెప్పాడు. అక్కడ వారి నుంచి బాలరాజు రూ.25వేలు తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతడ్ని బీసీ వెల్ఫేర్ ఆఫీసుకు తీసుకెళ్లి సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఏసీబీ డీఎస్పీ బీవీఎస్ఎస్ రమణమూర్తి విలేకరులతో మాట్లాడుతూ.. 2016లో హాస్టల్ విద్యార్థుల స్కాలర్‌షిప్ స్కాంలో బాలరాజు ఏసీబీకి చిక్కారని, అయినా ఆయన తీరులో మార్పు రాలేదని అన్నారు. ఈ కేసు కోర్టులో నడుస్తుందని, ఈనెల 26న వాయిదా కూడా ఉందని తెలిపారు. తాజా కేసులో బాలరాజును అరెస్టు చేశామని, గురువారం ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే ఏసీబీ టోల్‌ఫ్రీ నెంబర్ 1064కి లేదా నేరుగా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐలు ఎస్‌వీ రమణ, కె.భాస్కరరావు, ఎస్‌ఐ డి.సత్యారావు, సిబ్బంది పాల్గొన్నారు.


లంచం సొమ్ముతో పట్టుబడిన బాలరాజు



బైక్‌పై లిఫ్ట్ ఇచ్చి.. కత్తితో బెదిరించి!

- వృద్ధురాలి నుంచి బంగారు నగల దోపిడీ
- పలాస పట్టణంలో పట్టపగలే ఘటన

8 లో




కిడ్నీ ఎంతో కీలకం

- డయాబెటిస్, బీపీతో ముప్పు
- జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్యులు
- నేడు వరల్డ్ కిడ్నీడే

6 లో

కిడ్నీ ఎంతో కీలకం

● డయాబెటిస్, బీపీతో ముప్పు ● నేడు వరల్డ్ కిడ్నీ డే

అరసవల్లి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి)

మనిషి మనుగడకు శరీరంలో కిడ్నీలు పోషించే పాత్ర కీలకం. మనం తీసుకునే ఆహారం, నీరు, మందులు తదితర వాటి నుంచి విష పదార్థాలను వేరు చేసి... శరీరం నుంచి బయటకు పంపించే ముఖ్యమైన పని కిడ్నీలు చేస్తాయి. ఎర్ర రక్త కణాల తయారీలో.. ఎముకలను బలంగా ఉంచడంలో కిడ్నీలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. కిడ్నీలు సరిగా పనిచేయకపోతే ప్రాణాలకే ప్రమాదం. ప్రపంచ వ్యాప్తంగా దీనిపై అవగాహన కల్పించేందుకు ఏటా మార్చి నెలలో 2వ గురువారం వరల్డ్ కిడ్నీ డేని నిర్వహిస్తున్నారు.

● కిడ్నీ వ్యాధి అంటే..

కిడ్నీలు మన శరీరంలోని వ్యర్థాలను వడబోసి బయటకు పంపించి వేస్తాయి. వీటిని సరిగా వడపోయలేని పరిస్థితినే కిడ్నీ వ్యాధి అంటారు. ఇది దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధి. మూత్రపిండం యొక్క మృదు కణజాలం దెబ్బతినడం వల్ల వాటి సామర్థ్యం క్షీణించి క్రమంగా రక్తాన్ని వడకట్టే సామర్థ్యాన్ని కిడ్నీలు కోల్పోతాయి

● కారణాలు ఇవీ...

అధిక రక్తపోటు, అదుపులో లేని మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు కలిగి ఉండడం, అధిక బరువు, వంశపారంపర్యంగా ఈ వ్యాధి వస్తుంది. పొగాకు నమలడం, పొగ తాగడం, మూత్ర పిండాలలో రాళ్ల, తరచుగా ఇన్‌ఫెక్షన్లకు గురికావడం, దీర్ఘకాలం నొప్పుల మందులు వాడడం వంటివి కిడ్నీ వ్యాధి రావడానికి కారణాలు. మధుమేహం దాదాపు 45 శాతం, రక్తపోటు 20 శాతం కారణంగా చెప్పవచ్చు.

● లక్షణాలు..

బరువు తగ్గడం, ఆకలి మందగించడం, పాదాలు, మోకాళ్ల, చేతుల వాపులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది దీని ప్రధాన లక్షణాలు. అలసట, యూరిన్‌లో రక్తం పోవడం, రాత్రివేళల్లో తరచుగా మూత్ర విసర్జన, నిద్ర పట్టకపోవడం, రాత్రిళ్ల తిమ్మిర్లు రావడం, చర్మం దురద, వికారం, వాంతులు, కండరాల నొప్పి వంటి లక్షణాలు ఉంటాయి.

● నిర్ధారణ ఇలా..

రక్తంలో క్రియాటినిన్ స్థాయిలను పరీక్షించడం. ఇది ఎక్కువగా ఉంటే గ్లామెరూలర్ ఫిల్టరేషన్ రేట్(జీఎఫ్ఆర్) పరీక్ష చేస్తారు. కిడ్నీ పరీక్షలు, రక్తంలో చక్కెర పరీక్ష, రక్తపోటును పరీక్షిస్తారు. వీటి ద్వారా వైద్యులు కిడ్నీ వ్యాధిని నిర్ధారిస్తారు.

● నివారణ ఎలాగంటే..

షుగరు వ్యాధి, బీపీని అదుపులో ఉంచుకోవడం, ఆరోగ్యకర ఆహార అలవాట్లు, సరిపడా మంచినీరు తీసుకోవడం, క్రమం తప్పక వ్యాయామం చేయడం వల్ల దీనిని నియంత్రణలో ఉంచుకోవచ్చు. కర్బూజా, కొబ్బరి నీళ్లు, ద్రాక్ష, దానిమ్మ, ఆపిల్, చెర్రీ, స్ట్రాబెర్రీ వంటి పండ్లను ఎక్కువగా తీసుకోవాలి. ఏటా కిడ్నీ సంబంధిత పరీక్షలు చేయించుకుని, వైద్యుని సంప్రదించాలి.

ఉద్దానంలోనే అధికం..

జిల్లాకు సంబంధించి ఉద్దానం ప్రాంతంలో ఎక్కువగా కిడ్నీ వ్యాధి కేసులు నమోదవుతున్నాయి. నీటిలో అధిక శాతం సిలికా, భార లోహాలు ఉండడం, వేడి వాతావరణం, అధికంగా పురుగుమందుల వాడకం, జన్యు సంబంధమైన కారణాలు ఇందుకు దోహదం చేస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో 2,595 మంది దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్నారు. జిల్లాలో అధికంగా పలాస, రాజపురం, బెజ్జిపుట్టుగ, బెలగాం, మాణిక్యపురం, అక్కుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఈ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. పలాసలో కిడ్నీవ్యాధిపై పరిశోధన కేంద్రం కూడా నెలకొల్పారు. జిల్లాలో సోంపేట, హరిపురం, పలాస, శ్రీకాకుళంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో బాధితులకు డయాలసిస్ సేవలను అందిస్తున్నారు.

● మంచి అలవాట్లతోనే నివారణ..



ఆహారంలో ఎక్కువగా పండ్లు, కూరగాయలు తీసుకోవాలి, సరిపడినంత మంచినీటిని తాగాలి. బీపీ, మధుమేహం పూర్తిగా అదుపులో ఉంచుకోవాలి. శరీరానికి కావలసిన విశ్రాంతి, నిద్ర అందజేయాలి. ప్రతీ రోజు వ్యాయామం తప్పనిసరిగా చేయాలి. శరీర బరువును అదుపులో ఉంచుకోవాలి. ధూమపానం, ఆల్కహాల్ సేవించడం మానేయాలి. ఎటువంటి లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యుని సంప్రదించి, సలహాలను తీసుకోవాలి.

-డాక్టర్ కింజరాపు శ్రీనివాస్ నాయుడు, కిడ్నీవ్యాధి నిపుణులు

కనుల పండువగా కామదహనోత్సవం

భారీగా తరలి వచ్చిన భక్త జనం



పూజలు చేస్తున్న అర్చకులు



కామదహనోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులు

గార, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధి చెందిన శ్రీకూర్మ క్షేత్రంలో బుధవారం రాత్రి కామ దహనోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఏటా ఫాల్గుణ మాసం శుద్ధ త్రయోదశి నుంచి పూర్ణిమ వరకూ డోలోత్సవాలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్య పూజలు చేశారు. మేళతాళాలతో రాత్రి తిరువీధి నిర్వహించారు. శేష వాహనం పైన గోవిందరాజ స్వామి, శ్రీదేవి, భూదేవి, విగ్రహాలను, అశ్వవాహనంపై లక్ష్మణ స్వామి వారి విగ్రహం ఉంచారు. పెద్ద పుష్పక వాహనంపై సీతారాములు విగ్రహాలను, చిన్న పల్లకీపై సుదర్శన పెరుమాళ్‌ను ప్రధాన అర్చకులు చామర్ల సీతారామ నరసింహా చార్యులు, ఇతర అర్చక బృందం కొలువుదీర్చారు. మేళతాళాలతో కామ దహన మండపం వద్దకు తీసుకు వెళ్లారు. అక్కడ అర్చక బృందం ముందుగా విశ్వక్షేణ పూజ, పుణ్యాహవచనం, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. పుణ్యాహవచన జలంతో ముందుగా సిద్ధం చేసి ఉంచిన కొబ్బరి కమ్మపై సంప్రోక్షణ చేశారు. అనంతరం హోమాగ్నితో ఆ కొబ్బరి కమ్మకు అర్చక స్వాములు నిప్పంటించారు. ఈ ఉత్సవాన్ని తిలకించడానికి అశేషంగా భక్తులు తరలి వచ్చారు. అనంతరం కామ దహన ప్రదేశం చుట్టూ స్వామి వారు వాహనాల్లో మూడుసార్లు ప్రదక్షిణ చేస్తూ... తిరిగి మేళతాళాలతో ఆలయానికి చేరుకున్నారు. ఉత్సవం పూర్తయిన తర్వాత అక్కడి భస్మాన్ని భక్తులు నుదుట బొట్టుగా ధరించారు. ఈ కార్యక్రమంలో ఈవో గురునాథరావు, స్థానిక పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. సి.ఐ.పైడపునాయుడు, ఎస్.ఐ జనార్దనరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు సముద్ర స్నానాలు..

డోలోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం పడియ, సముద్ర స్నానాలు చేస్తారు. శ్రీకూర్మ క్షేత్రానికి దగ్గరలో ఉన్న సముద్రానికి వెళ్లి... భక్తులు పవిత్ర స్నానాలు ఆచరిస్తారు. తిరిగి కాలి నడకన ఆలయానికి చేరుకొని స్వామి వారిని దర్శించుకుంటారు.

ఘనంగా వల్లభ నారాయణుని ఉత్సవాలు



గొడుగుకు పూజ చేస్తున్న భక్తులు..

హరిపురం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రట్టి వల్లభ నారాయణ స్వామి డోలోత్సవాలను నాలుగో రోజు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారులు రట్టి సీతారాం, త్రినాథ్‌ల ఆధ్వర్యంలో స్వామికి తిరువీధులు నిర్వహించారు. పాలకొండంతో కూడిన గొడుగుతో తిరువీధుల్లో భక్తులకు స్వామి దర్శనమిచ్చారు. మహిళలు స్వామికి పాదపూజ చేసి మొక్కులను తీర్చుకున్నారు. అధికశాతం భక్తులు సముద్ర స్నానాలు చేసి... వల్లభనారాయణుని దర్శించుకున్నారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచే కాకుండా ఒడిశా నుంచి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం నుంచి సముద్రం వరకు కిటకిటలాడింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా స్థానిక వివేకానంద యువజనం సంఘం సభ్యులు ఏర్పాట్లు చేశారు. మరో రెండు రోజుల పాటు ఉత్సవాలు కొనసాగనున్నాయి.

అరసవల్లిలో...

అరసవల్లి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యప్రదాత అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామివారి డోలోత్సవం సందర్భంగా మొదటి రోజు కామదహనం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా అలంకరించిన స్వామివారి ఉత్సవమూర్తులను మాడవీధుల్లో ఊరేగించారు. సింహవాహనంపై మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా చిన్నతోట వద్దకు తీసుకువెళ్లారు. అనంతరం పూజలు చేసి, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో కామదహనోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇప్పిలి సాందీపశర్మ, రంజిత్ శర్మ, దర్భముళ్ల శ్రీనివాసశర్మ, సాంబమూర్తి, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



ఆదిత్యుని ఉత్సవ మూర్తులకు తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం

టార్గెట్ చేరుకుంటారా?

(ఐదో పేజీ తరువాయి)

లక్ష్యం కాగా ఇప్పటి వరకూ రూ.5.27 కోట్లు వచ్చింది. గత ఏడాది ఇదే సమయానికి సగం కూడా వసూలు కాకపోవడంతో ఇక్కడి అధికారులు ఉన్నతాధికారులతో చీవాట్లు తిన్నారు. చివరకు ఏదోఒకవిధంగా టార్గెట్‌కు చేరుకుని ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఏడాది మాత్రం ముందుగా మొండిబకాయలపై దృష్టి పెట్టి వాటిని సాధించారు. అనంతరం పెద్ద పద్దులపై పడి పన్నులు కట్టించారు. ఇక మిగిలింది కోర్టు వివాదాల్లో ఉన్నవి, ప్రభుత్వ కార్యాలయం బకాయలు. వీటిపై ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటున్నారు. నెలాఖరు నాటికి పైరెండు మినహా శతశాతం లక్ష్యంగా పెట్టుకోవడం విశేషం. ఇచ్ఛాపురంలో రూ.5.03 కోట్ల పన్నుల లక్ష్యం కాగా రూ.1.85 కోట్లు మాత్రమే వసూలైంది. ఆమదాలవలసలో రూ.6.17 కోట్లకు గాను రూ.2.33 కోట్లు వచ్చింది. శ్రీకాకుళం నగర పాలకసంస్థలో రూ.47.11 కోట్ల పన్నుల లక్ష్యం కాగా ఇప్పటివరకు రూ.19.53 కోట్లు మాత్రమే రాబట్టుకున్నారు. కేవలం 17 రోజుల మాత్రమే గడువు ఉండడంతో 50 శాతానికి పైగా పన్నులు వసూళ్ల ఎలా చేయాలోనని అధికారులు ఆందోళన చెందుతున్నారు. మున్సిపాలిటీల ఆర్థిక పరిపుష్టికి పన్నులే ప్రధాన వనరు. అయితే సకాలంలో పన్నులు కడితేనే అభివృద్ధి సాధ్యమనేది ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంది.

నెలాఖరు నాటికి అధిగమిస్తాం..

టార్గెట్‌ను మార్చి నెలాఖరులోగా పూర్తి చేయడానికి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. ఇంటింటికీ నేరుగా వెళ్లి పన్నులు కట్టడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించడంతో పాటు కట్టకపోతే అనర్థాలు కూడా చెప్పి ఒప్పిస్తున్నాము. కొంతమంది వినియో గదారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కడుతున్నారు. సకాలంలో పన్నులు కడితే వారికి మినహాయింపు కూడా ప్రభుత్వం కల్పించింది.

-డి.ప్రభాకరరావు, రెవెన్యూ అధికారి, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ

గృహ నిర్మాణాలకు ఆర్థిక సాయం

● మే నెలాఖరుకు 12,685 ఇళ్లు పూర్తి చేయాలి

● కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం కలెక్టరేట్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా 2029 నాటికి జిల్లాలో అందరికీ గృహాల లక్ష్యాన్ని సాధించేందుకు, అసంపూర్తిగా ఉన్న గృహాల నిర్మాణం పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50వేలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ.75వేలు, పీవీటీజీ లబ్ధిదారులకు అదనంగా రూ.లక్ష వంతున ఇంటి నిర్మాణం కోసం అందించనున్నామన్నారు. 2024 డిసెంబరు 10 నాటికి నిర్మాణ దశలో ఉన్న ఇళ్లకు మాత్రమే ఇది వర్తిస్తుందన్నారు. మే నెలాఖరు నాటికి 12,685 గృహాలు పూర్తి చేయాలని, ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ నగేష్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు

● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశం

శ్రీకాకుళం కలెక్టరేట్/గుజరాతీపేట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఈ నెల 17 నుంచి 31వ తేదీ వరకు జరిగే పదో తరగతి పరీక్షలను అత్యంత పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వ హించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్లను ఆదేశించారు. ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాలు నుంచి బుధవారం ఎస్ఎస్‌సి పరీక్షలకు సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం, సానుకూల ప్రజా అవగాహన, పి-4 మోడల్ సర్వే, తదితర అంశాలపై కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. పదో తరగతి పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర చర్యలపై సూచనలు చేశారు. పరీక్ష హాలులోకి సెల్‌ఫోన్లను అనుమతించరాదని, సోషల్ మీడియాలో ఎటువంటి రూమర్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 24, 25 తేదీల్లో నిర్వహించే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు సిద్ధం కావాలన్నారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని అన్నారు.

నివేదిక రూపొందించండి..

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మాట్లాడుతూ పరీక్షలకు సంబంధించి సమగ్ర నివేదికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు నిర్వహించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 163-బి సీఆర్‌పీసీ సెక్షన్ అమలు చేయాలని, జెరాక్స్, నెట్ సెంటర్లను మూసివేయించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా బస్సులు నడపాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్వో ఎం.వేంకటేశ్వరరావు, జెడ్పీ సీఈవో శ్రీధర్ రాజా, సీపీవో ప్రసన్నలక్ష్మి, డీపీవో భారతి సౌజన్య, వ్యవసాయాధికారి త్రినాథస్వామి, డీఈవో తిరుమల చైతన్య, డీఎంహెచ్‌ఓ డాక్టర్ బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అడుగంటి‘నది’

(ఐదో పేజీ తరువాయి)

ఏపీ గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీనికితోడు నది సమీపంలోనే ఉన్న ఇటుకల పరిశ్రమ లకు నీరు అధికంగా వాడుతున్నారు.

ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు..



మహేంద్రతనయ నదిలో మార్చి నాటికే నీరు లేకపోవటం ఈ ఏడాదే చూస్తున్నాం. ఈసారి నదిపక్కన పొలంలో పొద్దుతిరుగుడు, జొన్న పంటలు వేశాము. ఇప్పుడు నదిలో నీరులేక నష్టపోవాల్సి వస్తోంది. ఒడిశాలో ఎగువన అడ్డుకట్ట వేయడం వల్ల ఉన్ననీరు కూడా కిందకు రావడం లేదు.

-సోనాపురం అగ్గిన్న, కొసమాళ రైతు

తాగునీటికి ఇబ్బందులు తప్పవు..



మహేంద్రతన నదిలో నీటి నిల్వలు అడుగంటి పోయాయి. దీంతో ఈ ఏడాది వేసవిలో తాగునీటికి ఇబ్బందులు తప్పేలా లేవు. ఎప్పుడూ మే నెల ఆఖరులో ఇలాంటి పరిస్థితులు కనిపించేవి. ఈఏడాది మార్చిలోనే కష్టాలు వస్తున్నాయి.

-బసవ పరమేష్ రెడ్డి, మెళియాపుట్టి

తాగునీటికి ఇబ్బంది లేకుండా చేస్తాం..



నదిలో ఉన్న తాగునీటి పథకాల నుంచి ఇప్పుడైతే నీరు వస్తోంది. అయితే నదిలో ఒడిశా రైతులు పాతపట్నం వద్ద అడ్డుకట్ట వేయడంతో నీరు రావడం లేదు. ఒడిశా అధికారులతో మాట్లాడి అడ్డకట్టలను తొలగించాలని కోరుతాం. తాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటాము.

-ప్రసాద్ పండా, ఎంపీడీవో, మెళియాపుట్టి

వైభవంగా రామ మందిర ప్రారంభోత్సవం



భద్రమ్మ తల్లికి పూజలు

శ్రీకాకుళం కల్చరల్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): బలగలో ఉన్న బుచ్చిపేటలో రామ మందిరాన్ని పునర్నిర్మించారు. ఈ సందర్భంగా బుధవారం ఘనంగా ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించారు. 100 మంది భక్తులు సీతారాముల విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. మేళతాళాలు, బాజాభజంత్రీలు, వాయిద్యాలతో ఈ యాత్ర కొనసాగింది. గురువారం సీతారామ కల్యాణం చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామ దేవత భద్రమ్మ తల్లికి ముర్రాటలు, 108 కళాశాలతో మహిళలు ఊరేగింపుగా వెళ్లి... అమ్మవారికి చల్లదనం చేశారు. కాకి వీధి ముత్యాలమ్మ తల్లికి, బరాటం వారి వీధిలో ఉన్న నీలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు.



సీతారాములను పూలతో అలంకరించిన దృశ్యం



మాట్లాడుతున్న లక్ష్మణమూర్తి

వినతుల పరిష్కారానికి చర్యలు

● కొవ్వాడ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మణమూర్తి

జి.సిగడాం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): పీజీఆర్ఎస్‌లో వచ్చిన వినతులు త్వరితగతిన పరిష్కంచేలా చర్యలు తీసుకోవాలని కొవ్వాడ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మణమూర్తి కోరారు. బుధవారం జి.సిగడాం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సు, పీజీఆర్ఎస్‌లో వచ్చిన వినతులు ఎప్పటికప్పుడు పరిష్కారంకాకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. సమస్యలు పరిష్కారంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని ప్రశ్నించారు. తహసీల్దార్ ఎం.శ్రీకాంత్, టీడీలు నిర్మల, గాయత్రి, వీఆర్వోలు పాల్గొన్నారు.

నేడు ఉచితంగా కిడ్నీ పరీక్షలు



అరసవల్లి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళంలోని కేవైఎన్ హాస్పిటల్‌లో ప్రపంచ కిడ్నీ దినోత్సవం పురస్కరించుకుని గురువారం ఉచితంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు కిడ్నీవ్యాధి నిపుణుడు డాక్టర్ కింజరాపు శ్రీనివాస్ నాయుడు తెలిపారు. ఈ పరీక్షలను వినియోగించుకోవాలని కోరారు. దేశంలో మూత్రపిండాల వ్యాధికి సంబంధించి 38 శాతం మరణాలు సంభవిస్తున్నాయని చెప్పారు. ప్రజలు మూత్రపిండాల వ్యాధి బారిన పడడానికి మధుమేహం, అధిక రక్తపోటు, దీర్ఘకాలిక గ్లామెరూలర్ వ్యాధులు కారణమని తెలిపారు.రాష్ట్రంలోని శ్రీకాకుళం, ఒడిశా, గోవా వంటి రాష్ట్రాల్లో దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారని చెప్పారు. సరైన స్క్రీనింగ్, మూత్రపిండాల గురించి అవగాహన లేకపోవడంతో 50 శాతం కంటే ఎక్కువ మంది రోగులు చివరిదశలో వస్తున్నారని తెలిపారు.వీటి గురించి ముందే తెలుసుకోవడానికి సీరం క్రియేటినిన్, మూత్రపరీక్ష, ర్యాండమ్ బ్లడ్ షుగర్, రక్తపోటు పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

వెల్ఫేర్ ఆఫీసర్స్ రాష్ట్ర కార్యదర్శిగా రవికుమార్

సోంపేట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): స్టేట్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్రకార్యదర్శిగా బారువ వసతిగృహం వెల్ఫేర్ ఆఫీసర్ బి.రవికుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు విజయవాడలో బుధవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కరాపాడులో రహదారి భద్రత వారోత్సవాలు

కవిటి, మార్చి12(ఆంధ్రజ్యోతి): మండలంలోని కరాపాడు టోల్‌ప్లాజా వద్ద జాతీయరహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బరంపురం ఎన్‌హెచ్‌ఏఐ పీడీ దర్శి ప్రకాష్ రోడ్డుపై ప్రయాణించే సమయంలో తీసుకోవల్సిన జా గ్రత్తలను వివరించారు.కార్యక్రమంలో ఆర్ఈ సాహు, ప్రాజెక్టు మేనేజర్ సెంథిల్ కుమార్, కేవీప్రసాద్, టోల్ ప్లాజా మేనేజర్ అనీష్‌జాన్, కెరవి పాల్గొన్నారు.

రాజగోపాలరావుకు ఘన నివాళి

ఆమదాలవలస, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావుకు ఎమ్మెల్యే కూనరవికుమార్, మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి, పీసీసీ ప్రధానకార్యదర్శి సనపల అన్నాజీరావు, కాళింగసంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు పేడాడ జనార్దనరావు నివాళులర్పించారు. బుధవారం రాజగోపాలరావు జయంతి పురస్కరించుకుని కొత్తరోడ్డు వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు.

పిఠాపురం సభను విజయవంతం చేయాలి

బూర్జ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): పిఠాపురంలో 12వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించే జనసేన సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు.ఈ మేరకు బుధవారం బూర్జలో పార్టీ నాయకులు చలో పిఠాపురం పోస్టర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో జనసేన నాయకులు కోరుకొండ మల్లేశ్వరరావు, కొత్తకోట నాగేంద్ర,కొల్ల జయరాం, గేదెల వాసుదేవరావు, మజ్జి రాంబాబు, తోట అప్పలరాజు పాల్గొన్నారు.

కార్యదర్శులపై పనిభారం తగ్గించండి



కవిటి: ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న కార్యదర్శులు

బూర్జ, మార్చి 12(ఆంధ్రజ్యోతి): తమపై పనిభారం తగ్గించాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు.ఈ మేరకు బుధవారం బూర్జ ఎంపీడీవోకు జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు మెట్ట అమరనాథ్, బూర్జ మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు కరణం మురళీమోహన్‌రావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

●కవిటి, మార్చి12(ఆంధ్రజ్యోతి): పనిభారం తగ్గించాలని కవిటి మండల పంచాయతీ కార్యదర్శులు కోరారు.కవిటి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేశారు.అలాగే జగతి పంచాయతీలోని తీరప్రాంత గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు నిధులు మంజూరుచేయాలని సర్పంచ్ పి.వరప్రసాద్, ఉపసర్పంచ్ బూషరాజు, గ్రామస్థులు కె.లచ్చయ్య,ఎ.అప్పన్న కోరారు. ఈ మేరకు శ్రీకాకుళంలో డీపీవో భారతిసౌజన్యకు వినతిపత్రం అందజేశారు.

ఎక్కువ పని దినాలు కల్పించాలి

కంచిలి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకం వేతనదారులకు ఎక్కువ పనిదినాలు కల్పించేలా సిబ్బంది కృషిచేయాలని ఎంపీడీవో వి.తిరుమలరావు కోరారు. బుధవారం కంచిలిలో ఉపాధి హామీ ఏపీవో ధనుంజయతో కలిసి సమీక్షించారు. కార్యక్రమంలో ఈసీ రమణమూర్తి పాల్గొన్నారు.

లోకేష్‌తోనే యువత భవిత సాధ్యం

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ



మాట్లాడుతున్న వెంకటరమణ

శ్రీకాకుళం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): యువత భవితను దెబ్బతీసింది వైఎస్ జగనే అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ విమర్శించారు. యువత భవిత లోకేష్‌తోనే సాధ్యమని తెలిపారు. బుధవారం శ్రీకాకుళంలో విలేకరులతో మాట్లాడుతూ మట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏకంగా రూ.4,271 కోట్లు ఫీజు, వసతి దీవెన బకాయిలు పెట్టేశారన్నారు. 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చారని తెలిపారు. కానీ జగన్ తొమ్మిది లక్షల మందికి కుదించేసి ఏడు లక్షల మంది విద్యార్థులకు అన్యాయం చేశారని ఆరోపించారు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ, ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ హామీపై జగన్ మాట తప్పారన్నారు. కమీషన్ల కోసం పరిశ్రమలపై దాడులు చేసి జగన్ ప్రభుత్వం పెట్టుబడుల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేసి నిరుద్యోగం పెంచిందని చెప్పారు. సమావేశంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎంజే బాబు, బి.భాస్కరరావు పాల్గొన్నారు.

అదనంగా ధాన్యం కొనుగోలు

●ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్



మాట్లాడుతున్న రవికుమార్

ఆమదాలవలస, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని నాలుగు మండలాల రైతుల నుంచి ప్రభుత్వం అదనంగా ధాన్యం కొనుగోలు చేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో సాగు చేసిన రైతులు ఇటీవల రైతు సేవాకేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించినా, ఇంకా ధాన్యం నిల్వలు ఉన్నట్లు తనకు పలువురు రైతులు తెలియజేశారని పేర్కొన్నారు. ఈ సమస్యపై ఇటీవల అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు సంబంధితమంత్రులకు తెలియజేసినట్లు చెప్పారు.దీంతో నియోజకవర్గంలో అదనంగా రైతుల నుంచి లక్ష క్వింటాళ్ల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అనుమతిఇచ్చినట్లు తెలిపారు. పొందూరు మండలంలో 35 వేలు, ఆమదాలవలస, బూర్జ మండలాల్లో 25 వేలు క్వింటాళ్లు చొప్పున, బూర్జ మండలంలో 25 క్వింటాళ్లు చొప్పున, సరుబుజ్జిలి మండలంలో 15 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.

పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు: డీఈవో

పొందూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల నిర్వహణకు పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లుచేశామని జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య తెలిపారు. బుధవారం పొందూరు ప్రభుత్వోన్నత పాఠశాలలో నిర్వహి స్తున్న పాఠశాల సముదాయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 17నుంచి జరుగనున్న పదో తరగతి పరీక్షలకు 149 కేం ద్రాలు ఏర్పాట్లుచేస్తున్నామని, 28,984 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఆరు కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామనిచెప్పారు.ఛీఫ్ సూరింటెండెంట్, డిపార్ట్ మెంట్ అధికారి, సిట్టింగ్‌స్క్వాడ్‌ను నియమించినట్లు తెలిపారు. ఓపెన్‌స్కూల్ విధానంలో పదో తరగతికి సంబంధించి ఎనిమిది కేంద్రాల్లో 807 మంది పరీక్షలకు హాజరుకానున్నారని చెప్పారు.

●కవిటి, మార్చి12(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులకు క్లస్టర్ స్థాయిలో బుధవారం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొరివంక, కవిటి, రాజ పురం, బెలగాం పరిధిలో ఉపాధ్యాయులతో జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఎంఈవో ధనుంజయ మజ్జి ప్రభుత్వం నిర్దేశించిన అంశాలను వివరించారు.

●సరుబుజ్జిలి, మార్చి12(ఆంధ్రజ్యోతి):నూతన పోకడల్లో బోధనలు సాగించినప్పుడే విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని సమగ్ర శిక్ష సీఎంవో పేడాడ ప్రభాకరరావు తెలిపారు. మండలంలోని రొట్టవలస హైస్కూల్‌లో నిర్వహించిన క్లస్టర్ వనరుల కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష ఐఈడీ కో-ఆర్డినేటర్ బి.గోవిందరావు, హెచ్‌ఎం కత్తిరి రామకృష్ణరావు పాల్గొన్నారు.

● కవిటి,మార్చి12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నతంగా లక్ష్యాన్ని నిర్ణయించుకొని, అదేఆలోచనతో ముందుకు సాగాలని అనకాపల్లి అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు కోరారు.బుధవారంబొరివంక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామకృష్ణ పాల్గొన్నారు.

● ఇచ్ఛాపురం, మార్చి12(ఆంధ్రజ్యోతి): చదువులో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఈదుపురం జడ్పీ ఉన్నతపాఠశాల హెచ్‌ఎం తమ్మయ్య తెలిపారు. బుధవారం పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించారు.

●సోంపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి) : పలాసపురం జడ్పీ ఉన్నతపాఠశాలలో వీడ్కోలు కార్య క్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బల్ల హరికృష్ణ, వెంకటరమణ, నాగేశ్వరరావు, విద్యాకమిటీ ఛైర్మన్ బి.రాజేశ్వరరావు పాల్గొన్నారు.

వెబ్‌సైట్‌లో పదో తరగతి హాల్ టిక్కెట్లు

గుజరాతీపేట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి):ఓపెన్ స్కూల్ పదో తరగతి విద్యార్థుల హాల్ టిక్కెట్లు ఏఐ కోఆర్డినేటర్ సెంటర్లు, ఓపెన్ స్కూల్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు డీఈవో ఎస్.తిరుమల చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఈ నెల 17 నుంచి 28వ తేదీ వరకు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని పేరొన్నారు.ఈమేరకుహాల్‌టిక్కెట్లు వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఫోటో పడని హాల్ టికెట్లతోపరీక్ష ప్రవేశానికి అనర్హులని, అటువంటి విద్యార్థులు అధ్యయన కేంద్రాలకు సంప్రదించాలన్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్స్ ఫ్లయింగ్ స్క్వాడ్ల నిరంతర పర్యవేక్షణలో మాస్ కాపీయింగ్ లేకుండా ఏర్పాట్లు చేస్తు న్నామన్నారు. పరీక్ష సమయంలో సందేహాలు ఉంటే నివృత్తి చేసుకునేందుకు జిల్లా విద్యాశాఖాధికారికార్యాలయంలోకంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కంప్యూటర్ ఆపరేటర్ నెంబరు 8328269673, సహాయ కమిషనర్ నెం. 9505678655 సంప్రదించాలని కోరారు.

నేటి నుంచి బాలపార్వతమ్మ పేరంటాల వార్షికోత్సవం

ఎచ్చెర్ల, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిలకపాలెం పంచాయతీలోని పార్వతమ్మపేటలోని బాలపార్వతమ్మ పేరంటాల 56వ వార్షికోత్సవాలు గురువారం నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం కలశ స్థాపన, పసుపు, కుంకుమార్చన పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

నేడు ప్రజావేదిక

పొందూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): పొందూరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గురువారం మండలంలో 2023-24లో జరిగిన ఉపాధి పనులకు సంబంధించి ప్రజావేదిక గురువారం నిర్వహించనున్నట్లు ఏపీవో శ్రీనివాసరావు తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో సిబ్బంది తనిఖీలు, గ్రామ సభలు నిర్వహించారని పేర్కొన్నారు.

మెకట్రానిక్స్‌లో ఉద్యోగాలకు శిక్షణ

అరసవల్లి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ఆసక్తి గల యువతకు జర్మనీ భాష నేర్పించి మెకట్రానిక్స్‌లో ఉద్యోగాలు కల్పించేందుకు శిక్షణ ఇవ్వనున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి యు.సాయికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. '2 కామ్స్' సంస్థతో కలిసి ఏపీఎస్ఎస్‌డీసీ శిక్షణను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఇందుకోసం డిగ్రీ/డిప్లొమా ఇన్ మెకట్రా నిక్స్/ఎలక్ట్రికల్/ఇనుస్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన 18 నుంచి 40 సంవత్సరాలు వయోపరిమితి కలిగి ఉండాలని తెలిపారు. సంబంధిత శాఖలో కనీసం మూడేళ్ల అనుభవం గల స్త్రీ, పురుష అభ్యర్థులకు ఆరునెలల పాటు ఏ1, ఏ2, బి1, వీసా ప్రాసెసింగ్‌కు సంబంధించిన శిక్షణఇచ్చి నెలకు 2800 నుంచి 3600 యూరోలు జీతంతో ఉద్యోగావకాశాన్ని కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ మేరకు నైపుణ్య శిక్షణ విశాఖపట్నం, విజయవాడల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

బీఆర్ ఏయూ రిజిస్ట్రార్‌గా సుజాత కొనసాగింపు

ఎచ్చెర్ల, మార్చి 12(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ పి.సుజాత తదుపరి పాలకమండలి సమావేశం జరిగే వరకు కొనసాగుతారని వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె ఏడాది పదవీ కాలం ఈనెల 11వ తేదీతో ముగిసిందని పేర్కొన్నారు. త్వరలో పాలకమండలి సమావేశం నిర్వహించి రిజిస్ట్రార్ నియామకంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఆశీలు వేలం పాట వాయిదా

ఆమదాలవలస, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీ పరిధిలోని ఆశీల వసూళ్లతో పాటు కబేళా, చింతాడ సంత ఆశీల వసూళ్లకు నిర్వహించిన వేలంపాట వాయిదాపడింది.బుధవారం ఉదయం 10.30 గంటలకు మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్, అధికారులు వేలం పాట నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. అయితే పాటకు ముగ్గురు కాంట్రాక్టర్లు హాజరుకాగా, వారు సర్కారు పాట ధరకు విముఖ చూపారు. దీంతో అధికారులు వేలం పాటను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

రేపు షిర్డీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ

శ్రీకాకుళం రూరల్, మార్చి12(ఆంధ్రజ్యోతి): మండలంలోని కళ్ళేపల్లిలో గౌరీ సమేత మణి నాగేశ్వరరావు స్వామి దేవస్థానం ప్రాంగణంలో బుధవారం షిర్డీ సాయినాథుని యంత్ర ప్రతిష్ఠ విగ్రహావిష్కరణ మహోత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణదాత మూకళ్ల జయానంద్ మాట్లాడుతూ విగ్రహాన్ని శుక్రవారం ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో టీడీపీ నాయకులు మూకళ్ళ శ్రీనివాసరావు, అప్పలసూరి, వెంకటాద్రి, గోవింద్ పాల్గొన్నారు.

కౌన్సిలర్‌కు అనర్హత నోటీసు జారీ

● మునిసిపల్ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల

ఇచ్ఛాపురం, మార్చి12(ఆంధ్రజ్యోతి): మునిసిపల్ వైస్ ఛైర్‌పర్సన్, ఏడో వార్డు కౌన్సిలర్ లాభాల స్వర్ణమణి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని పేర్కొంటూ ఆమె సభ్యత్వానికి సంబంధించి అనర్హత చర్యలపై మునిసిపల్ కార్యాలయం నుంచి ఇన్‌చార్జి కమిషనర్‌గా ఉన్న టీపీవో వినయ్ కుమార్ నోటీసు జారీచేశారు. ఈప్రకటనను మునిసిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, కమిషనర్ ఎన్.రమేష్, ఇతర మునిసిపల్ అధికారులు, పాత్రికేయులు ఉన్న వాట్సాప్ గ్రూపుల్లో బుధవారం స్వర్ణమణి షేర్‌చేశారు. కౌన్సిలర్‌గా నిర్వర్తించాల్సిన విధులపై నిరక్ష్యం వహించారని,సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగంచేశారని తదితర ఆరోపణలు ఆ ప్రకటనలో ఉన్నాయి. ఈ ఆరోపణలు అవాస్తవమని స్వర్ణమణి ఒక ప్రకటనలో ఖండించారు.బడ్జెట్‌సమావేశంలో పట్టణ ప్రణాళిక విభాగ ఆదాయంపై ప్రశ్నించడంతోపాటు అక్రమ భవనాలపై చర్యలు తీసుకోవాలని సమావేశంలో లేవనెత్తడం తదితర కారణాల వల్ల తనపై కమిషనర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. కాగా కీలకమైన నోటీసు జారీచేసే సమయంలోఛైర్‌పర్సన్ రాజలక్ష్మికి తెలియకుండా నోటీస్ జారీ చేస్తారా అని రెగ్యులర్ కమిషనర్ ఎన్.రమేష్‌కు వివరణ కోరగా తనకు సంబంధం లేదని తెలిపారు. కమిషనర్ సెలవులో ఉన్న సమయంలో ఇన్‌చార్జి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారి అనర్హత నోటీసు జారీ చేయడం చర్చనీయంశంగా మారింది.

ఫీజు రీయింబర్స్‌మెంట్ మంజూరు చేయాలి


శ్రీకాకుళం అర్బన్,మార్చి12(ఆంధ్రజ్యోతి): యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు, ఫీజురీయింబర్స్‌మెంట్ మంజూరు చేయాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం శ్రీకాకుళంలో వైసీపీ నాయకులు యువత పోరు కార్యక్రమాన్ని పార్టీ పిలుపు మేరకు నిర్వహించారు. తొలుత పొన్నాడ వంతెన వద్ద ఉన్న జ్యోతిరావుపూలే పార్కు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేశారు. అనంతరం డీఆర్వోకి వైసీపీ నాయకులు ధర్మాన కృష్ణదాస్, తమ్మినేని సీతారాం, సీదిరి అప్పలరాజు,గొర్లె కిరణ్‌కుమార్, రెడ్డి శాంతి, నర్తు రామారావు, చింతాడ రవికుమార్, తమ్మినేని చిరంజీవినాగ్, పిరియా విజయలు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని,నిరుద్యోగ భృతి ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు.

వైసీపీలో బయటపడిన విభేదాలు

ఆమదాలవలస, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఆమదాలవలసలో వైసీపీలో అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. బుధవారం ఆ పార్టీ యువతపోరు కార్యక్రమానికి పిలుపునిచ్చింది. దీంతో ఇక్కడ వైఎస్సార్ విగ్రహం వద్దకు తొలుత పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అనుచరులతో చేరుకున్నారు. అనంతరం అక్కడకు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కేవీజే సత్యనారాయణ కూడా అనుచరులతో వచ్చారు.ఆ సమయంలో మునిసిపాలిటీకి చెందిన ఓ నాయకుడు చింతాడ రవికుమార్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేయడంతో తమ్మినేని సీతారాం అసహనం వ్యక్తం చేశారు.


ఇంటర్ పరీక్షలకు 427 మంది గైర్హాజరు

గుజరాతీపేట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలుబుధవారం ప్రశాంతంగా జరిగాయి. బుధవారం ఫిజిక్స్-2, ఎకనామిక్స్ -2 పేపర్లకు పరీక్షలు నిర్వహించారు. సెట్-2 పేపర్ పరీక్షలకు వినియోగించగా,ఇందులో జనరల్ విభాగంలో 17,997 మందికిగాను 17,600 మంది హాజరు కాగా397 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యకు సంబంధించి 1,096 మందికిగాను 1,066 మంది విద్యార్థులు హాజరు కాగా 30 మంది గైర్హాజర య్యారు. పరీక్షల్లో బుధవారం ఎటువంటి మాల్ ప్రాక్టీస్ జరగలేదని అధికారులు ధ్రువీకరించారు. మొత్తం 427 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.





ఎత్తిపోతల పథకాలు మంజూరు చేయండి


సీఎం చంద్రబాబుకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

పాతపట్నం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గపరిధిలో కొత్తగా ఎత్తిపోతల పథకాలు మంజూరు చేయాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కోరారు. ఈ మేరకు బుధవారం సీఎం చంద్రబాబు నాయుడును అసెంబ్లీ సెంట్రల్ హాల్‌లో కలిసి వినతి పత్రం అందించారు. నియోజకవర్గంలో ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయాధారంగానే జీవనం సాగిస్తున్నారన్నారు. వర్షాధార భూముల కారణంగా ఎత్తిపోతల పథకాలు మంజూరుచేస్తే రైతులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. పాడైన ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చర్యలు తీసుకోవాలని కోరారు. పాతపట్నంలో ఐసీడీఎస్ భవనంతో పాటు అంగన్‌వాడీ, మినీ అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

వైసీపీ హయాంలో భూ కబ్జాలపై రెవెన్యూ సదస్సులు: ఎమ్మెల్యే శిరీష



పలాస, మార్చి 12(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కబ్జాలు, భూ రికార్డుల మార్పిడి తదితర అంశాలపై కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రెవెన్యూ సదస్సులు నిర్వ హించి, భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం అసెంబ్లీలో వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలపై మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించి చిన్న కట్టడాలు కట్టారని, వారికి నోటీసులిచ్చి తీయలేకపోతున్నామని, నోటీసులు ఇస్తుంటే కోర్టు నుంచి స్టేలు తీసుకొస్తున్నారన్నారు. మహిళల సర్వతో ముఖాభివృద్ధికి, మహిళాభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళా సాధికారతపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, దీనికి సూపర్ సిక్స్‌లో ప్రత్యేక స్థానం కల్పించారన్నారు.

అసెంబ్లీలో మనవాణి

నర్సింగ్ కళాశాల పూర్తి చేయాలి: గొండు శంకర్


సీఎం చంద్రబాబుకు వినతిపత్రం ఇస్తున్న శంకర్

అరసవల్లి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): రూరల్ మండలంలోని సింగుపురం వద్ద నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాలను త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కోరారు. మంగళవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ 2014-15లో తొలివిడత రూ.5 కోట్లు కేటాయించారన్నారు. పనులు ప్రారంభించిన తర్వాత, కేవలం రూ.రెండు కోట్లు విడుదల చేయగా పనులు నిలిచిపోయాయని, ఇంకా రూ.11 కోట్లు బకాయిలు విడుదల కావాల్సి ఉందని తెలిపారు. ప్రస్తుతం రూ.20 కోట్లు మంజూరు చేస్తే కళాశాల అందుబాటులోకి వస్తుందని చెప్పారు.

ఎత్తిపోతల పథకానికి నిధులు ఇవ్వండి

గార మండలంలోని వమ్మరవెల్లి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలిసి వినతిపత్రం అందించారు. సీఎంఆర్ఎఫ్ నుంచి బాధితులకు ఆర్థిక సాయం అందించాలని కోరారు.

ఉపాధి అవకాశాలు కల్పించాలి: ఎమ్మెల్యే ఎన్ఈఆర్



రణస్థలం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కోరారు. బుధవారం శాసన సభలో ఆయన మాట్లాడుతూ.. ఇక్కడి రసాయనిక పరిశ్రమల్లో పూర్తి స్థాయిలో స్థానిక యువతకు ఉపాధిదొరకడం లేదన్నారు. నియోజకవర్గం పరిధిలో సుమారు 15 రసాయన పరిశ్రమలున్నాయని, 30 వేలమంది వరకు పనిచేస్తే వారిలో నాలుగు వేల మంది మాత్రమే స్థానికులు ఉన్నారని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు చెందిన యువత ఇక్కడ ఉపాధి పొందుతున్నా రన్నారు. అప్పట్లో పరిశ్రమలు వస్తే పిల్లలకు ఉపాధి దొరకుతుందని భూములిచ్చారని, నేడు స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడంలో పరిశ్రమ యాజమాన్యాలు కుంటిసాకులు చెప్పి తప్పించు కుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పైడిభీమవరం పరిధిలో నీరు, గాలి పూర్తిగా కలుషిత మయ్యాయని, చాలా మంది రోగాలబారిన పడుతున్నారని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ పథకాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

క్రైం కార్నర్

లిఫ్ట్ ఇచ్చి బంగారం దోపిడీ

- వృద్ధురాలికి కత్తి చూపి బెదిరింపు
- పట్టపగలే ఘటన.. ప్రజల్లో ఆందోళన


ఘటన గురించి స్థానికులకు చెబుతున్న బాధితురాలు యశోద

పలాస, మార్చి 12(ఆంధ్రజ్యోతి): కిడ్నీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తన భర్తకు సపర్యలు చేసి తిరిగి వెళ్తున్న ఓ వృద్ధురాలికి గుర్తు తెలియని ఆగంతకుడు తన బైక్‌పై లిఫ్ట్ ఇచ్చి రోడ్డు పక్కన తోటలోకి తీసుకెళ్లి కత్తితో బెదిరించి బంగారం దొంగిలించిన ఘటన బుధవారం జంట పట్టణాల్లో సంచలనం కలిగించింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. కోసంగిపురం గ్రామానికి చెందిన దుంపల యశోద తన భర్త అప్పన్నకు కిడ్నీలు చెడిపోవడంతో కాశీబుగ్గలోని కిడ్నీ ఆసుపత్రిలో డయాలసిస్ చేస్తుం డడంతో ఆమె సపర్యలు చేసి చేస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం ఆసుపత్రికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లేందుకు బయలు దేరింది. ఆసుపత్రి నుంచి బయటకు వచ్చి బస్సు కోసం వేచి ఉండగా బైక్‌పై ఓ గుర్తు తెలియని యువకుడు వచ్చి తన వాహనంపై ఎక్కమని చెప్పి మీ గ్రామం తీసుకు వెళతానని నమ్మబలికాడు. తొందరగా వెళ్లవచ్చని నమ్మి బైక్ ఎక్కింది. జీఎంఆ కాలనీ సమీపంలోకి రాగానే అక్కడున్న తోటల్లోకి ఆమెను ఆ ఆగంతకుడు తీసుకువెళ్లి కత్తితో బెదిరిం చాడు. ఆమె మెడలో ఉన్న రెండు తులాల మంగళ సూత్రం, అరతులం బంగారు శతమానం, బంగారు ఆభరణాలు లాక్కుని క్షణాల్లో పరారయ్యాడు. వీటి విలువ సుమారు రూ.2.50 లక్షలు ఉంటుందని అంచనా. అయితే ఈ హఠాత్ప రిణామంతో ఆమె బెంబేలెత్తి రోడ్డుపైకి వచ్చి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి వచ్చి వివరాలు తెలుసు కున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు ఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలి నుంచి వివరాలు సేకరిం చారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పి.సూర్య నారాయణ తెలిపారు. ఇదిలా ఉండగా పట్టపగలు జాతీయ రహదారికి సమీపంలోనే ఇలా నిలువు దోపిడీ జరగడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు, పిల్లలు బంగారం వేసుకొని బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేని దుస్థితి నెలకొందని, ఇలాంటి బెదిరింపులు, దోపిడీలు వరుసగా జరుగుతుండడంపై ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పోలీసులు చర్యలు తీసుకుని ఇటువంటి వాటిని నియంత్రించాలని కోరుతున్నారు.

మహిళ ఆత్మహత్య


తులసమ్మ (ఫైల్)

నందిగాం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): సుభద్రాపురం గ్రామానికి చెందిన టొంప తులసమ్మ (54) బుధవారం పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. తులసమ్మ భర్త దండాసి సుమారు 20 ఏళ్ల కిందట మృతి చెందగా కుమార్తె పార్వతికి వివాహం చేసింది. అయితే ఆమెను భర్త వదిలేయడంతో పార్వతి తన కుమారుడు కుజ్జ జానకిరావుతో కలిసి తల్లి వద్దనే ఉంటోంది. తులసమ్మకు కొద్దిగా మతిస్థిమితం లేకపోవడంతో బుధవారం ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉన్న పురుగుల మందును సేవించడంతో అపస్మారక స్థితికి చేరింది. గుర్తించిన కుటుంబ సభ్యులు, స్థానికులు పోలీ సులకు సమాచారం ఇచ్చి చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఆమె అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మనవడు జానకిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ షేక్‌మహ్మద్ ఆలీ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఒడిశా టు సూరత్

- పది కేజీల గంజాయి స్వాధీనం
- ఇద్దరు అరెస్ట్


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకటప్పారావు

ఇచ్ఛాపురం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ఒడిశా నుంచి సూరత్‌కు పది కేజీల గంజాయి తరలిస్తున్న ఒడిశాకు చెందిన ఇద్దరు వ్యక్తులను పట్టణ పోలీ సులు పట్టుకున్నట్లు డీఎస్పీ వెంకట అప్పారావు తెలిపారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో సీఐ మీసాల చిన్నమనాయుడు, పట్టణ ఎస్ఐ ముకుందరావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. డీఎస్పీ కథనం మేరకు.. ఒడిశాలోని అస్కా ముమిదహ గ్రామానికి చెందిన బూరగాన సింహాం చలపాత్ర, సంజయ బెహరా సూరత్‌లో పనిచేస్తున్నారు. అక్కడ గంజాయి వ్యాపారం చేసే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆయన చెప్పిన విధంగా గంజాయిని ఒడిశా నుంచి తీసుకువెళ్లి కేజీకి రూ.తొమ్మిది వేలు చొప్పున తీసుకునేవారు. ఈ క్రమంలో గంజాయిని ఇచ్చేందుకు అంగీకరించిన సింహాంచల పాత్ర తనకు తెలిసిన గంజాం జిల్లా కొద్ద గ్రామానికి చెందిన గంజాయి అమ్మే వ్యక్తి వద్ద 10 కేజీల 310 గ్రాముల కొనుగోలు చేశారు. ఆ గంజాయితో బస్సులో ఇచ్ఛా పురం చేరుకున్నారు. ఇక్కడి నుంచి సూరత్ వెళ్లేందుకు రైల్వే స్టేషన్‌కు చేరు కుని అనుమానాస్పదంగా కనిపించడంతో పట్టణ పోలీసులు తనిఖీ చేపట్టి వారి వద్ద ఉన్న గంజాయిని ఉన్నట్లు గుర్తించి ఇద్దరినీ అరెస్ట్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఎచ్చెర్ల, మార్చి 12(ఆంధ్రజ్యోతి): జరజాం జంక్షన్ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు.. శ్రీకాకుళం రూరల్ మండలానికి చెందిన చోడిపల్లి త్రినాథరావు, ఆయన భార్య నిహారిక ద్విచక్రవాహనంపై శ్రీకాకుళం నుంచి నెల్లిమర్ల వెళ్తున్నారు. ఈ సమయంలో వెనుక నుంచి వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. దీంతో త్రినాథరావు, నిహారికతో పాటు వెనుక నుంచి ద్విచక్రవాహనంతో ఢీకొన్న వ్యక్తి కూడా గాయపడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పిల్లలకు భోజనాలు పెట్టినట్లు లేదు

- రాష్ట్ర ఫుడ్ కమిటీ సభ్యుడు అసంతృప్తి
- మళ్లీ వస్తా.. మార్పు రావాల్సిందే
- స్పష్టం చేసిన బి.కాంతారావు


మెళియాపుట్టి: ఎస్సీ వసతిగృహంలో రికార్డులను పరిశీలిస్తున్న కాంతారావు

మెళియాపుట్టి/పాతపట్నం/హిరమండలం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులకు భోజనాలు పెడుతున్నట్లు కనిపించడం లేదని రాష్ట్ర ఫుడ్‌కమిటీ సభ్యుడు బి.కాంతారావు అసంతృప్తి వ్యక్తంచేశారు. బుధవారం ఆయన మెళియాపుట్టి, పాతపట్నం, హిరమండలం మండలాల్లో ఆకస్మికంగా సందర్శించారు. వసతిగృహాలు, కేజీబీవీలు, ఎంఎల్ఎస్ పాయింట్లు, మొబైల్ డిస్పెన్సరీలు, అంగన్ వాడీ కేంద్రాలు, రేషన్ బియ్యం సరఫరా విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మెళియా పుట్టి ఎస్సీ వసతి గృహంలో 73 మంది విద్యార్థులున్నప్పటికీ పప్పులో సరిపడా టమోటాలు లేకపోవడంపై ప్రశ్నించారు. స్టాకు రిజిస్టర్ సరిగా లేకపోవడం, మరుగుదొడ్లు వినియోగించక పోవడంపై మండిపడ్డారు. తక్షణం వార్డెన్ నరసింహ మూర్తికి మెమో ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తాను మరలా వస్తానని, అప్పటికి మార్పు కనిపించాలని ఆదేశించారు. విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకోవాలని, ఉన్నత లక్ష్య సాధన దిశలో తయారవ్వాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే రేషన్ డిపోలు, హాస్టళ్లలో రికార్డులు సరిగా నిర్వహించక పోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. హిరమండలం కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అమలు చేస్తున్న మెనూ, వంటకాలు, రికార్డులు పరిశీలించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్లు పాపారావు, కిరణ్‌కుమార్, హనుమంతరావు, డీటీ ప్రసాదరావు, సీఎస్‌డీటీ ప్రసాదరావు, ఐసీడీఎస్ పీవో టి. విమలారాణి తదితరులు పాల్గొన్నారు.

మస్తర్లలో దిద్దుబాట్లు

- సామాజిక తనిఖీలో వెల్లడి

జలుమూరు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మండలంలో గత ఏడాది ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనుల్లో పలు గ్రామాల్లో మస్తర్లలో దిద్దుబాట్లు, పని కల్పించేందుకు సిబ్బంది అదనంగా సొమ్ములు వసూలు చేసినట్లు బయటపడింది. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎంపీపీ వాన గోపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల వారీగా పనులపై సమీక్షించారు. మాకివలస గ్రామంలో పనుల వివరాలు ప్రదర్శించే బోర్డులు ఏర్పాటు చేయకుండా బిల్లులు చెల్లింపులు జరిగినట్లు గుర్తించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ సుధాకరరావు మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయి సిబ్బంది సక్రమంగా పనిచేయకుంటే వారి నుంచి రికవరీతో పాటు వేటు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో డీవీవో స్వరూపరాణి, ఏపీడీలు లోకేష్, శ్రీనివాసరెడ్డి, హెచ్ఆర్ మేనేజర్ శ్రావణ్‌కుమార్, మండల కన్వీనర్ బగ్గు గోవిందరావు, జడ్పీటీసీ ప్రతినిధి మెండ రాంబాబు, ఎంపీడీవో అప్పలనాయుడు, ఏపీవో శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చల్లని సమయంలో పనులు చేపట్టాలి

నరసన్నపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): వేసవిలో ఉపాధి వేతనదారులు చల్లని సమయంలో పనులు చేయాలని డ్వామా పీడీ సుధాకరరావు సూచించారు. బుధవారం నరసన్నపేట మేజర్ పంచాయతీలో నీటి గుంతలను పరిశీలించారు. రోజువారి వేతనం రూ.300 పైగా వచ్చేలా పనులు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో యుగంధర్ పాల్గొన్నారు.


జలుమూరు: ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

ఘనంగా చక్రతీర్థ స్నానం


నందివాహనంపై ఉత్సవమూర్తులు

ఎల్.ఎన్.పేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మోదుగవలస జంక్షన్‌లో వెలసిన రామలింగేశ్వర స్వామి చక్రతీర్థ స్నానం బుధవారం నిర్వహించారు. ఆలయ 31వ వార్షికోత్స వంలో భాగంగా బుధవారం పురోహితులు కలియ పండా, బలరాంపండా ఆధ్వర్యంలో వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేశారు. నంది వాహనంపై ఉత్సవమూర్తులను వేంచేపు చేసి వంశధార నదికి తీసుకువెళ్లి చక్రతీర్థ స్నానం చేయించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

డోలో పౌర్ణమి ఉత్సవాలు

పోలాకి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ప్రియాగ్రహంలో కొలువై ఉన్న లలిత త్రిపరాంతకేశ్వర స్వామి, లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయం వద్ద డోలో పౌర్ణమి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు ముర్రాటలతో ఆలయం వద్దకు వెళ్లి స్వామికి సమర్పించారు. వంశపారంపర్య అర్చకులు శ్రీనాథ్, కిషోర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం వెయిట్ లిఫ్టింగ్, ఈడుపురాయి, ఉలవల బస్తాల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నేడు కామదహనోత్సవం

పలాసరూరల్,మార్చి12(ఆంధ్రజ్యోతి): ఫాల్గుణ మాసం డోలోపౌర్ణమి సందర్భంగా ఒడియా బ్రాహ్మణుల ఆధ్వర్యంలో గురువారం కామదహనోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వందల ఏళ్ల నుంచి ఈ కార్యక్రమం చేపడుతున్నామని దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

ద్విచక్ర వాహనాలు ఢీ: యువకుడి మృతి

- వచ్చేనెల 16న వివాహం జరగనుండగా ఘటన


మధు(ఫైల్)

పాతపట్నం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ద్వారకాపురం సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లాబర గ్రామానికి చెందిన కణపల మధు (24) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. లాబర గ్రామానికి చెందిన కణపల మధు, బావమరిది మండల శివ తెంబూరు నుంచి లాబర ద్విచక్ర వాహనంపై వస్తుండగా సారవకోట మండలం జమ్ముచక్రం గ్రామానికి చెందిన వేణుగోపాల్ ద్విచక్రవాహనంపై గంగువాడ నుంచి తెంబూరు వెళుతుండగా ద్వారకాపురం కూడలి వద్ద రెండు బైక్‌లు ఢీకొని ఈ ఘటన జరి గింది. ఈ ప్రమాదంలో కణపల మధు అక్కడి కక్కడే మృతిచెందాడు. మధుకు వచ్చే నెల 16వ తేదీన వివాహం జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే కొత్తపల్లి సమీపంలోని కరడాసంగి గ్రామంలో ఉన్న తన చెల్లెలి వద్దకు వెళ్లి చెల్లెలి భర్త మండల శివతో కలిసి లాబర వస్తుండగా జరిగినప్రమాదంలో మధు మృతి చెందడంతో ఆయన కుటుం బంలో విషాదం నెలకొంది. మండల శివకు తీవ్ర గాయాలు కాగా స్థానిక సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నాడు. తండ్రి కణపల కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడు విజయవాడలో ఓ ఐరన్ ఫ్యాక్టరీలో రోజువారీ కూలీగా పని చేస్తున్నాడు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు సాయమ్మ, కృష్ణ కన్నీరుమున్నీరవుతున్నారు.

బడ్జెట్ సమావేశానికి వైసీపీ కౌన్సిలర్లు డుమ్మా

- కోరం లేక వాయిదా

పలాస,మార్చి12(ఆంధ్రజ్యోతి): పలాస-కాశీబుగ్గ మునిసిపల్ సమావేశానికి వైసీపీ కౌన్సిలర్లు డుమ్మా కొట్టడంతో ముచ్చటగా మూడోసారి వాయిదా పడింది. బుధవారం మునిసిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైసీపీ కౌన్సిలర్లు డుమ్మా కొట్టడం, కేవలం 12 మంది సభ్యులు మాత్రమే వచ్చిన నేపథ్యంలో కోరం లేక వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ.. జనవరి, ఫిబ్రవరి నెలల్లో బడ్జెట్ సమావేశాలు నిర్వహించినప్పటికీ ఆయా సమయాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో వాయిదా వేశా మన్నారు. ప్రస్తుతం సభ్యులు తక్కువ సంఖ్యలో రావడంతో తప్పనిపరిస్థితుల్లో వాయిదా వేస్తున్నా మన్నారు. సమావేశంలో కమిషనర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి 'బొడ్డేపల్లి' కృషి


మాజీ ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు చిత్రపటానికి పూలమాల వేస్తున్న నేతలు

నరసన్నపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ఆరుసార్లు ఎంపీగా వ్యవహరించి జిల్లా అభివృద్ధికి బొడ్డేపల్లి రాజగోపాలరావు విశేష కృషి చేశారని కాళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు అన్నారు. బుధవారం బొడ్డేపల్లి రాజగోపాలరావు 102వ జయంతి సందర్భంగా ఆయనకు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాళింగ కులా నికి రిజర్వేషన్ తెచ్చిన ఘనత ఆయనదేనన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, ఉప్పాడ పూర్ణచంద్రరావు, బలగ మురళీ, హనుమంతు ఆనందరావు, సిగిలిపల్లి అనందరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు టెక్కలిలో జిల్లాస్థాయి రెవెన్యూ సదస్సు

టెక్కలి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): టెక్కలి, శ్రీకాకుళం, పలాస రెవెన్యూ డివిజన్లకు సంబంధించి రెవెన్యూ అధికారుల సమావేశం గురువారం స్థానిక ఆదిత్య కేశవ కల్యాణ మండపంలో నిర్వహిం చనున్నారు. ఈ సదస్సు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కలెక్టర్, జేసీ ఆధ్వర్యంలో జరుగు సమావేశంలో డీఆర్వో, ఆర్డీవోలు, తహసీల్దార్లు, డీటీలు, సీఎస్‌డీటీలు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్లు, విలేజ్ సర్వేయర్లు, పీజీఆర్ఎస్ మోనటరింగ్ టీమ్, వీఆర్వోలు హాజరవుతారు. క్షేత్ర స్థాయిలో పెండింగ్ రెవెన్యూ సమస్యలపై చర్చించనున్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసెల్ సిస్టమ్‌లో వచ్చే అర్జీల పరిష్కారం, కోర్టు కేసులు, 22ఏ కేసులు, సచివాలయాల్లో పేరుకుపోయిన కేసులు, ఇళ్ల కాలనీ సమస్యలు, ఈకేవైసీ, భూమి వివరాలు, ఆధార్, ఫోన్ నెంబర్ల లింకేజ్‌లు, ఇతర భూ సమస్యలు, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలకు పరిష్కారాలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం

నరసన్నపేట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): పేదల అభ్యున్నతే వైసీపీ లక్ష్యం అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బుధవారం వైసీపీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో పోలాకి జడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

- టెక్కలి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం టెక్కలిలో నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేడాడ తిలక్ జెండా ఎగురవేశారు. ప్రజలంతా కూటమి ప్రభుత్వ పాలనకు విసిగిపోయి మళ్లీ జగన్ పాలన కోరుతున్నారన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోండి

టెక్కలి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): వేసవిలో నీటి ఎద్దడి లేకుండా అన్ని గ్రామాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో చింతాడ లక్ష్మీబాయి అన్నారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్య దర్శులతో సమావేశం నిర్వహించారు. తాగునీటి వనరులు, సమస్యలపై ఆరా తీశారు సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మోహన్, ఈవోపీఆర్డీ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

నూతన విధానాలతో బోధించాలి

హిరమండలం,మార్చి12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలు చేసే నూతన విధానాలతో బోధన చేపట్టాలని ఎంఈవో కె.రాంబాబు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రైమరీ, సెకండరీ స్థాయి ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ప్రారంభించారు. మారుతున్న కాలంతో పాటు పెరుగుతున్న సాంకేతి కతను అనుసరించి బోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ టి.కేశవరావు పాల్గొన్నారు.

ఇష్టంగా చదవాలి


నందిగాం: డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

నందిగాం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉన్నతంగా ఎదగాలని నందిగాం ఉన్నతపాఠశాల హెచ్ఎం వై.హరిబాబు అన్నారు. బుధవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని కోరారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఎస్ఎంసీ చైర్మన్ ఎస్.శ్యామసుందరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- జలుమూరు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా సిద్ధం కావాలని, ప్రశ్న పత్రాలను క్షుణ్ణంగా చదివి సమాధానాలు ఆయాలని లింగాలవలస ఉన్నత పాఠశాల హెచ్ఎం ఉంగటి సూర్యనారాయణ అన్నారు. బుధవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

న్యూస్ బాక్స్

నేడు పోర్టు నిర్వాసితుల స్థలాలకు లాటరీ

టెక్కలి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు పరిధి నిర్వాసిత గ్రామమైన విష్ణుచక్రంలో 80 పీడీఎఫ్‌లకు సంబంధించి గురువారం లబ్ధిదారులకు లాటరీ ద్వారా ఇళ్ల స్థలాలు కేటాయించనున్నట్లు ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు కస్పా నౌపడా పరిధి ఆర్ అండ్‌ఆర్ కాలనీలో జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు.

పిల్లలతో పనులు చేయిస్తే చర్యలు

కాశీబుగ్గ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): వస్త్రాలు, కిరాణా, మెకానిక్ షాపుల్లో చిన్న పిల్లలతో పను లు చేయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని లేబర్ అధికారి ఎం.విజయ్‌కుమార్, జిల్లా చైల్డ్‌లైన్ అధికారి శ్రీనివాస్‌రావు హెచ్చరించారు. బుధవారం పలాస-కాశీబుగ్గలో పలు దుకాణాలను తనిఖీ చేశారు. ముగ్గురు పిల్లలను గుర్తించామని చెప్పారు.

సస్యరక్షణతో అధిక దిగుబడి

పాతపట్నం, మార్చి12(ఆంధ్రజ్యోతి): సస్యరక్షణ చేపట్టి సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిం చడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఆమదాలవలస కేవీకే శాస్త్రవేత్త వి.హరికుమార్ అన్నారు. బూరగాం గ్రామంలో బ్రెడ్స్ ఆధ్వర్యంలో జీడిమామిడి రైతులకు యాజమాన్య పద్ధతులపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యానవన శాఖాధికారి ఎస్.మంగమ్మ మాట్లాడుతూ.. ఉద్యానవనశాఖ ద్వారా అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని కోరారు.

చికిత్సపొందుతూ ఒకరి మృతి

రణస్థలం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సంచాం గ్రామానికి చెందిన పప్పల రమణ (35) చికిత్సపొందుతూ మృతిచెందాడు. జేఆర్‌పురం పోలీసుల కథనం మేరకు.. పప్పల రమణ బుధవారం ఉదయం తల్లి, భార్యతో గొడవపడి పురుగుల మందు తాగాడు. చికిత్స నిమిత్తం శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. రమణకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య పెంటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జేఆర్‌పురం ఎస్ఐ ఎస్.చిరంజీవి కేసు నమోదుచేశారు.

యువకుని మృతదేహం లభ్యం

గార మార్చి 12 (ఆంధ్రజ్యోతి): శ్రీకూర్మం పంచాయతీ పరిధిలోని మత్స్యలేశం సముద్ర తీరంలో యువకుడి మృతదేహం బుధవారం ఉదయం లభ్యమైంది. చిన్నవత్సవలస వద్ద ఆదివారం సముద్ర స్నానం చేస్తూ జి.సిగడాం మండలం దేవరవలసకు చెందిన కొడమటి అశోక్ (23) గల్లంతైన విషయం విదితమే. ఈమేరకు మత్స్యలేశం సముద్ర తీరం వద్ద గుర్తించినట్లు అందిన సమాచారం మేరకు గార పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఈ విషయాన్ని అశోక్ కుటుంబ సభ్యులకు పోలీసులు తెలియజేయడంతో వారు వచ్చారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు గార ఎస్ఐ జనార్దనరావు తెలిపారు.

పెండింగ్ ప్రాజెక్టులకు నిధులివ్వాలి

నందిగాం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): సాగునీటికి సంబంధించి పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని, లేకుంటే పోరాటం తప్పదని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవింద రావు, కార్యదర్శివర్గ సభ్యుడు కె.మోహనరావు హెచ్చరించారు. బుధవారం నందిగాంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆఫ్‌షోర్ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తిచేస్తారని ప్రశ్నించారు. పుష్కరన్నర కాలమైనా ప్రాజెక్టు పూర్తికాక పోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. గిరిజన ప్రాంతాలను ఐదో షెడ్యూల్‌లో చేర్చా లని, ఐటీడీఏ ఏర్పాటు చేయాలని కోరారు. నంబూరు షణ్ముఖరావు, పి.సాంబమూర్తి, హెచ్.ఈశ్వరరావు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌ను వినియోగించుకోవాలి

పలాస, మార్చి 12(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ ఎన్.రామారావు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం టిడ్కో ఇళ్ల కేటాయింపు, అర్బన్‌లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలపై దరఖాస్తులు స్వీకరించారు.